ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM




fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-07-2025, సోమవారం

# నటి సరోజాదేవి ఇకలేరు

.1969లో పద్మశ్రీ

.1992లో పద్మభూషణ్

కలైమామణి బిరుదు (తమిళనాడు ప్రభుత్వం)

గౌరవ డాక్టరేట్ (బెంగళూరు విశ్వవిద్యాలయం) >>2




చిరస్మరణీయ పాత్రలు - తెలుగు, తమిళ, హిందీ భాషల్లో

# నేడే తెలంగాణ లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ





**జూలై14,తెలంగాణ రాష్ట్రంలోని** పేదలకు పండుగ లాంటిదే ఈ రోజు. పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో 11 మంది లబ్ధిదారులకు స్వయంగా రేషన్ కార్డులు అందజేయనున్నారు.దీనితోప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలుస్తున్నట్లు సంకేతమిచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా 3.58 లక్షల కొత్త కార్డులు ఈ కార్యక్రమంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన 3.58 లక్షల కొత్త రేషన్ కార్డులను పేదలకు అందించనున్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధాన్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి.రాష్ట్రంలో మొత్తం కార్డుల సంఖ్య 95 లక్షలు దాటి ఈ కొత్తగా మంజూరైన కార్డులతో కలుపుకొని తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల మొత్తం సంఖ్య 95 లక్షలకుపైగా పెరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది.

## మరోమహమ్మారి-భవిష్యవాణి



**జూలై14,సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ** మహంకాళి అమ్మవారి ఆలయంలో రంగం కార్యక్రమం సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి చేశారు. ఈ వేడుకలో అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో జరిగే సంఘటనలను తెలుపుతారు. ఈసారి స్వర్ణలత మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరో మహమ్మారి దేశాన్ని వెంటాడుతుంది. అలాగే అగ్నిప్రమాదాలు కూడా సంభవించగలవు. అందుకే ప్రజలు జాగ్రత్తగా ఉండాలి" అని స్పష్టంగా హెచ్చరించారు.వర్షాలు -పంటలపైశుభవార్త మహమ్మారి, ప్రమాదాలపై హెచ్చరికలు ఇచ్చినప్పటికీ, స్వర్ణలత రైతులకు ఊరటనిచ్చే భవిష్యవాణి చేశారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసేలా చూస్తానని, పంటలుబాగా పండేలా కాపాడతానని చెప్పారు. ఇది వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ ప్రజలకు మంచి శుభవార్తగా మారింది. ఈ భవిష్యవాణికి హాజరైన వేలాది మంది భక్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.పూజా విధానాలపై సూచన అమ్మవారి ఆశీస్సులు మరింత బలంగా లభించాలంటే సక్రమమైన పూజలు నిర్వహించాలని మాతంగి స్వర్ణలత కోరారు. ఆలయంలో జరిపే పూజలతో పాటు ప్రజలు కూడా తమ ఇంట్లో భక్తి శ్రద్ధలతో ఆచరించాలని సూచించారు. మాతంగి భవిష్యవాణి ప్రతి ఏడాదిలానే ఈ సంవత్సరం కూడా భక్తులలో భయాన్ని కలిగించినప్పటికీ, ఆశాభావాన్ని కూడా అందించింది.

# దలైలామా వారసత్వంపై భారత్‌చైనా మధ్య ఉద్రిక్తతలు



**జూలై14,భారత ప్రభుత్వం** ఇప్పటికే దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసింది. ఇది టిబెట్ బౌద్ధమత వ్యవస్థలో అంతర్గత అంశంగా మాత్రమే పరిగణించబడుతుందని భారత వైఖరి.చైనా ఎంబసీ వ్యాఖ్యలు - భారత్‌లోని వ్యక్తులపై ఆరోపణలు దలైలామా వారసత్వంపై వ్యాఖ్యలతో అభ్యంతరం చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్ మాట్లాడుతూ, భారత్‌లోని కొంతమంది వ్యక్తులు దలైలామా వారసత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అలాగే, టిబెట్ సమస్యలు ఎంతో సున్నితమైనవని, వాటిపై భారత విదేశాంగ నిపుణులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దలైలామా వ్యాఖ్యలు-వారసుడు భారత్‌లోనే జన్మించవచ్చు.దలైలామా వారసత్వంపై భారత్‌చైనా మధ్య ఉద్రిక్తతలు దలైలామా వారసత్వంపై భారత్ చైనా మధ్య ఉద్రిక్తతలు వారసత్వంపై చైనాకు హక్కులేదని దలైలామా ప్రకటన ఇటీవల దలైలామా మాట్లాడుతూ, తన తర్వాతి జన్మ భారత్‌లోనే కావచ్చని పేర్కొన్నారు. దలైలామా వారసత్వంపై నిర్ణయం పూర్తిగా తనదేనని స్పష్టం చేశారు.చైనా డిమాండ్-తమ ఆమోదం తప్పనిసరి అంటున్న డ్రాగన్ వారసుడి ఎంపికపై పట్టు సాధించే ప్రయత్నం దలైలామా వారసుడి ఎంపికకు తమ ఆమోదముద్ర తప్పనిసరి అని చైనా వాదిస్తోంది. ఇది చైనా అంతర్గత వ్యవహారమని మరోసారి తేల్చిచెప్పింది. జైశంకర్ చైనా పర్యటన-సమయం గమనార్హం 2020 గల్వాన్ ఘటన తర్వాత భారత విదేశాంగ మంత్రిఎస్.జైశంకర్ తొలిసారి చైనా పర్యటనకు సిద్ధమవుతున్నారు. చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యితో కీలక చర్చలు జరగనున్న నేపథ్యంలో, దలైలామా వారసత్వంపై చైనా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు వారసుడి ఎంపికకు దలైలామాకే పూర్తి హక్కు దలైలామా పుట్టినరోజు వేడుకల సందర్భంగా, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, 15వ దలైలామాను ఎంపిక చేసే హక్కు పూర్తిగా ప్రస్తుత దలైలామాకే ఉంటుందని తెలిపారు. చైనాకు ఆ అధికారం లేదని తేల్చిచెప్పారు. అనంతరం దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా డిమాండఇటీవల చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని పేర్కొన్నారు దలైలామా. అది కూడా భారత్ లో కావచ్చొని అన్నారు. తన వారసత్వంపై నిర్ణయం తీసుకునే హక్కు చైనాకు లేదని స్పష్టం చేశారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవ ఏర్పాట్లు షురూ



**జూలై14,తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్23 నుండి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమల లో ఏర్పాట్లు మొదలయ్యాయి. తొమ్మిదిరోజులుపాటు జరిగే దేవుని ఉత్సవాలకు దేశవిదేశాల ఉండి ఆశేషంగా భక్తులు తరలివస్తారనే ముందుచూపుతో అన్ని విధాలా అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు, గ్యాలరీలు నిర్మాణం, మాఢవీధుల్లో ఎండకు, వానకు రక్షణగా చలువపందిళ్ళు. జర్మన్ షెడ్ లు వేసేందుకు ఇంజనీరింగ్ పనులు ఆదివారం మొదలయ్యాయి. తొలుత ఉత్తరమాఢవీధినుండి ఈ పనులు శ్రీకారంచుట్టారు. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాలుమాత్రమే జరగనున్నాయి. ఈ వాహన భక్తుల మధ్య జరిపిం చేందుకు తిరుమలతిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. భద్రత పరంగా ఆలయం పరిసరాలు, మాఢవీధుల్లో గ్యాలరీలు, ఇనుప పైపులతో నింపేస్తున్నారు. ఈ పనులు మెల్లగా నెలన్నరరోజులు పటిష్టంగా సాగనున్నాయి. బ్రహ్మోత్స వాలకు ముందే ఆణివార ఆస్థానంకూడా వస్తుండటంతో తిరుమల భద్రత పరంగా సిద్ధమైంది. తిరుమలకొండపై ప్రతిరోజూ ఉత్సవాలు, సేవలే, బ్రహ్మోత్సవాల కు కొండను సర్వాంగసుందరంగా ముస్తాబుచేసే పనులు ఆరంభమ య్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 24నుండి తొమ్మిదిరోజులు ఆలయమాఢ వీధుల్లో వివిధ రకాల వాహ నసేవల్లో స్వామివారు భక్తులకు దర్శన మివ్వనున్నారు. మాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పా టుచేసే పనులు ఇంజనీరింగ్ చేపడుతోంది.

# వివాహ బంధానికి సైనా కశ్యప్ గుడ్ బై



**జూలై14,భారత బ్యాడ్మింటన్** కు గర్వకారణమైన స్టార్ షట్లర్లు సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ ఏడేళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలికారు. 2018లో ఘనంగా వివాహం చేసుకున్న ఈ జంట, ఏడేళ్ల అనంతరం విడిపోయారు. ఈ విషయాన్ని స్వయంగా సైనా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించడంతో అభిమానుల మధ్య చర్చనీయాంశమైంది.జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు మార్గాల్లోకి తీసుకెళ్తుంది అంటూ ఆమె షేర్ చేసిన సందేశంలో ప్రశాంతత, వ్యక్తిగత ఎదుగుదల కోసం విడిపోతున్నామని పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చలు, ఎన్నో ఆలోచనల తర్వాత కశ్యప్ పారుపల్లి, తాను విడిపోవాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొంది. తాము ప్రశాంతత, ఎదుగుదల, స్వస్థతను ఎంచుకున్నామని తెలిపింది. సైనా అభిమానులను తమ గోప్యతను గౌరవించాలని కోరారు. అయితే కశ్యప్ ఈ విషయం మీద ఇప్పటివరకు స్పందించలేదు.ఘనంగా వివాహం సైనా, కశ్యప్‌ల పరిచయం పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ సమయంలో మొదలైంది. సహచర శిక్షణ క్రమంగా స్నేహంగా మారి, చివరికి ప్రేమలో మారింది. 2018లో ఇద్దరూ గచ్చిబౌలిలో ఘనంగా వివాహం చేసుకున్నారు. బ్యాడ్మింటన్ ప్రపంచంలో ఈ జంటకు విశేష గౌరవం ఉంది. ఒలింపిక్ కాంస్య పతక విజేత, మాజీ ప్రపంచ నంబర్‌వన్ అయిన సైనా, గత కొంతకాలంగా గాయాలతో బాధపడుతోంది.2023 జూన్‌లో ఆమె చివరిసారి ప్రొఫెషనల్ మ్యాచ్ ఆడగా,ఆ తర్వాత >>2

# సింగరేణి నిధులు ఇక్కడే ఖర్చు చేస్తాం మంత్రి వివేక్ వెంకటస్వామి



**జూలై14,హైదరాబాద్:** సింగరేణి సంస్థకు సంబంధించి డిఎంఎఫ్టి నిధులను సింగరేణి ప్రాంతాల్లోనే ఖర్చు చేసేలా త్వరలో చట్టం తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా మంచమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో పర్యటించారు. వరుసగా గనులు మూత పడటంతో ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయన్న మంత్రి కొత్త బొగ్గు గనులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఁగా వ్యవ హరిస్తున్న అధికారులు, ఆగ్రహం వ్యక్తం చేశారు.5 వేల కొత్త ఉద్యోగాలు ఈ మాట్లాడుతూ జైవర్లో 850 నిరక్ష సిబ్బంది పై సందర్భంగా మెగావాట్ల మూడో యూనిట్కు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా 5 వేల కొత్త ఉద్యోగాలు వస్తాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత రాష్ట్రంలో మొదటి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను మందమర్రిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోర్టు తీర్పు ఆధారంగా మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ కెటగిరీ పరిశ్రమ ల్లోని కీలక విభాగాల్లో శిక్షణ పొందిన కార్మికులను నియమించేలా చర్యలు తీసుకుంటామని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ విషయమై ఇప్పటికీ కార్మిక శాఖ కార్యదర్శిని ఆదేశించినట్లు చెప్పిన మంత్రి త్వరలోనే దీనిపై చట్టం కూడా తీసుకొస్తామన్నారు. పాశమైలారం ఫ్యాక్టరీలో కీలక విభాగాల్లో శిక్షణ పొందిన కార్మి కులను నియమించలేదని గుర్తించామన్నారు.

## ఆగస్టు మొదటి వారంలో నీట్ స్టేట్ కౌన్సెలింగ్




### ఇప్పటికే 43,400 మంది స్టేట్ ర్యాంకులను ప్రకటించిన తెలంగాణ హెల్త్ వర్సిటీ

**జూలై14, హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో స్టేట్ నీట్ కౌన్సెలింగ్ ఆగస్టు మొదటి వారంలో ప్రారంభం కానుంది. ఈ నెల 21 నుంచి ఆలిండియా కోటా, డీమ్డ్ వర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలకు మొదటి విడత కౌన్సెలింగ్ను ప్రారంభించనున్నట్టు మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ(ఎంసిసి) ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో, ఆగస్టు మొదటి వారంలో స్టేట్ నీట్ కౌన్సెలింగ్ ప్రారంభించే అవకాశం ఉంది. అయితే రాష్ట్రాలకు చెందిన కౌన్సెలింగ్ను ఈ నెల 30 నుంచి ఆగస్టు 6 వరకు పూర్తి చేయాలని ఎంసిసి సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మెడిలక్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ షెడ్యూల్ను కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ ఈ నెలాఖరులో ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎసి సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం నీట్ యూజీ 2025 కౌన్సెలింగ్ షెడ్యూలు ఎంసిసి ప్రకటించిన విషయం తెలిసిందే.విద్యార్థులు హాజరు ఈనెల 21నుంచి30 వరకు >>2

## 60 ఏళ్లు పూర్తి చేసుకున్న భద్రాచలం గోదావరి వంతెన



భద్రాచలం వద్ద గోదావరి నదిపై నిర్మించిన వంతెన ఇప్పుడు 60 ఏళ్ల గౌరవప్రద ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ వంతెనను భారతదేశ రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1965 జూలై 13న అధికారికంగా ప్రారంభించారు. అప్పట్లో ఇది భద్రాచలం ప్రజలకు ముఖ్యమైన రవాణా సౌకర్యాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించింది.నిర్మాణ విశిష్టత ఈ వంతెనను ముంబయికి చెందిన ఓ ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ నిర్మించింది. దీని మొత్తం పొడవు 3,934 అడుగులు కాగా, మొత్తం 37 పిల్లర్లు >>2

# పబ్ లలో ఆగని డ్రగ్స్ దందాలు



**జూలై14,హైదరాబాద్:** గ్రేటర్ పరిధిలో డ్రగ్స్ దందాలు ఆగడం లేదు. పబ్లలో మాదకద్రవ్యాల వాడకంపై సర్కారు ఓవైపు కఠినంగా వున్నా మరోవైపు స్మగ్లర్ల ఆగడాలు యధేచ్ఛగా కొనసాగుతూనే వున్నాయి. పోలీసులు, ఈగల్ బృందం, అబ్కారీ అధికారులు దాడులు చేసిన సందర్భాలు మినహాయించి మిగతా వేళల్లో నిర్వాహకులది ఆడింది ఆట పాడింది పాట అన్నట్లుగా వుంది. శివార్లలోని కొంపల్లిలో ఓ రెస్టారెంట్లో డ్రగ్స్ తో పట్టుబడ్డ స్మగ్లర్లు నగరంలోని అనేక పబ్లకు సరఫరాదారులు కావడం పోలీసులను విస్మయపరిచింది.పబ్ లలో యువకుల దందాలు పబ్లు.. కొన్నేళ్లుగా వీటి గురించి నిత్యం వార్తలు వస్తున్నాయి. విశ్వనగరంగా హైదరాబాద్ రూపాంతరం చెందుతున్న తరుణంలో ఆధునిక పోకడలు అలవరచుకున్న కొందరు యువతీ యువకులు పబ్లకు రావడం మద్యం తాగడం, ఆహారం తీసుకోవడం, సంగీతాన్ని ఆస్వాధించడం ఆనవాయితీగా మారింది. ఇంతవరకు బాగానే వున్నా కొన్ని పబ్లలో అసాంఘీక చర్యలు వెలుగు చూస్తుండడం పోలీసులతో పాటు సర్కారుకు కూడా తలనొప్పి వ్యవహారంగా మారిందని చెప్పాలి. పబ్లలో వచ్చే యువతకు హుషారు ఇచ్చేందుకు వీనులవిందైన సంగీతం ఏర్పాటు చేస్తుంటారు. అయితే ఇందులో పాటలు పాడే కొందరు యువతుల వేషధారణ అశ్లీలంగా వుండడం, వీరిని మద్యం సేవించిన కొందరు అసభ్యకరంగా తాకుతుండడం, ఈ సందర్భంగా కొన్నిసార్లు గొడవలు జరుగుతుండడం సాధారణంగా మారుతోంది. ఈ తరహా ఘటనలు గతంలో బేగంపేట్ ప్రాంతంలో గల రెండు పబ్లలో వెలుగు చూశాయి. పబ్లలో పాటలు పాడిన అమ్మాయిలను కిడ్నాప్ చేసేందుకు కొందరు యత్నించిన-ఘటనలు కూడా జరిగాయి. ఇక పబ్లకు వచ్చే-జంటలలో కొందరు కూడా అశ్లీల దుస్తులతో రావడం-అనేకసార్లు గొడవలకు దారితీస్తోంది. గచ్చిబౌలిలో ఓ ప్రముఖ గాయకుడు తన స్నేహితురాలితో కలిసి-కొంతమేర అసభ్యంగా వుండే దుస్తులతో రావడం, ఈ-సందర్భంగా అక్కడ వున్న కొందరు యువకులు సదరు యువతితో ఆ సభ్యంగా ప్రవర్తించడంతో గొడవ జరిగింది.దీంతో ఆ గాయకుడు తన స్నేహితురాలితో అసభ్యంగా ప్రవర్తించిన వారితో గొడవపడగా వారు ఇతగాడి ని తీవ్రంగా కొట్టారు. దీంతో ఈ వ్యవహారం ఆ పోలీసుల వరకు వెళ్లింది. ఇక మూడేళ్ల క్రితం బేగంపేట్లో లిబ్సన్ పబ్లో లో వెలుగుచూసిన అశ్లీల బాగోతం సంచలనం రేపింది. పాటలు పాడిన అమ్మాయిలు, వారితో పాటు వున్న అబ్బాయిలు ఒళ్లంగా కనిపించే విధంగా చినిగిపోయిన దుస్తులు వేసు కోగా, పబ్లకు వచ్చిన యువకులు కూడా తమ దుస్తులను కొంతమేర చింపుకుని మరీ తప్పతాగి మద్యం మత్తులో 5 అమ్మాయిలతో కలిసి చిందులు వేశారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు అర్థరాత్రి వేళ దాడులు చేసి అందరిని అరెస్టు చేసి కటకటాల్లో నెట్టారు. దీంతో ఆపబ్ను మూసివేశారు. ఇక వివిఐపిలు వుండే బంజారాహిల్స్‌లో గల ఫుడింగ్ అండ్ మింక్ పబ్లో వెలుగుచూసిన డ్రగ్స్ బాగోతం అందరికి తెలిసిందే. 24 గంటల పాటు హోటల్ కోసం అనుమతులు తీసుకుని దానిని పబ్ కోసం వాడుకున్న నిర్వాహకులు చివరకు మాదకద్రవ్యాలను సరఫరా చేసేవరకు వెళ్లారు.ఈపబ్కు వచ్చేవారు >>2

